

రేపు ఉద్యోగమేళా

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాల కల్పనకు శుక్రవారం ఉద్యోగమేళా నిర్వహించనున్నామని జిల్లా ఉపాధి అధికారి మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతి ఆక్సాలైఫ్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటీవ్, సేల్స్ మేనేజర్ల కోసం ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. బయోడేటా, ఆధార్‌కార్డు ఎస్సెస్సీ మెమో, ఫోటో వెంట తెచ్చుకోవాలన్నారు. మిగతా వివరాల కోసం 9959456793, 9948748428 నెంబర్లను సంప్రదించాలని కోరారు.



- 30 మంది విద్యార్థినులకు దాతల చేయూత
- ఔదార్యం చాటిన పూర్వ విద్యార్థులు
- దాతల సహకారం మరువలేని : పాఠశాల హెచ్‌ఎం

8

ఎత్తొండలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

సైకిల్ ఎక్కిన చదువుల కలలు

యూరియా కోసం రైతుల పాట్లు



- పంపిణీ కేంద్రం వద్ద బారులు తీరిన అన్నదాతలు
- ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున పంపిణీ
- పోలీసు బందోబస్తు మధ్య యూరియా పంపిణీ చేసిన అధికారులు

జక్రాన్‌పల్లిలో యూరియా కోసం క్యూ



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- వీసీలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి బుధవారం సాయంత్రం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు, ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు, ఉపాధి హామీ కూలీలచే పంట పొలాల్లో ఇసుక మేటలు తొలగింపు, ఈజీఎస్ కాంపోనెంట్ మెటీరియల్ పనుల పురోగతిపై చర్చించారు. ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ ఏ.ఈలు, ఏపీవోలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రాని వారి స్థానంలో కొత్తగా లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు ఇసుక మేటలు వేసిన ఆరు మండలాల్లోని పంట పొలాల్లో ఉపాధి హామీ కూలీలతో ఇసుక మేటలు తొలగింపజేయాలని అన్నారు. పనుల జాతరలో భాగంగా మెటీరియల్ కాంపోనెంట్ కింద మంజూరీ తెలిపిన మేజిక్ సోక్ పిట్లు, పశువుల కొట్టాలు, వర్మీ కంపోస్ట్ తదితర నిర్మాణ పనులను వెంటనే చేపట్టి, సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసేందుకు వీలుగా మరోసారి క్షేత్రస్థాయిలో కార్యాలయాల భవనాలను పరిశీలించి సమగ్ర వివరాలతో నివేదికలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీవో సాయాగౌడ్, హౌసింగ్ పీడీ పవన్ కుమార్, ఈఈ నివర్తి, డీపీవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జె.గోవిందు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం

- ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలి
- వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

8



ఉగ్ర జాడలా.. ఊడలా..?

బోధన్‌లో టెర్రరిస్టులతో ఓ యువకుడికి సంబంధాలు

- యువకుడిని అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు
- గతంలో అదే ప్రాంతంలో దొంగ పాస్‌పోర్టుల వ్యవహారం
- నగరంలోనూ పీఎఫ్ఐ కార్యకలాపాలు
- ఆర్మూర్‌లోనూ గతంలో ఎన్ఐఏ సోదాలు
- ఇంకా ఎవరైనా ఉన్నారనే కోణంలో పోలీసు ఆపరేషన్..?

నిజామాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బోధన్ పట్టణంలో ఉగ్ర జాడలు మరో సారి వెలుగులోకి వచ్చాయి. బుధవారం ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు పట్టణంలోని ఆచన్‌పల్లి ఆనీసానగర్‌కు చెందిన 23 ఏళ్ల యువకుడిని అదుపులోకి తీసుకోవడం జిల్లాలో కలకలం సృష్టిస్తోంది. జిల్లాలో గతంలో ఐఎస్ఐ, ఐఎస్ఐఎస్‌తో సంబంధాలు ఉన్నట్లు అనేక ఘటనలు వెలుగులోకి వచ్చిన క్రమంలో మళ్లీ బోధన్‌లో ఉగ్రజాడలు బయటకు రావడం సంచలనం కలిగిస్తోంది. బోధన్‌తో పాటు నిజామాబాద్ నగరంలో గతంలో అనేక ఉగ్రవాద లింకులు బయటపడిన ఘటనలు ఉన్నాయి. తాజాగా బోధన్‌కు చెందిన యువకుడితో ఐసీస్‌కు సంబంధాలు ఉన్నట్లు వార్తలు రావడంతో మరోసారి ఉగ్ర లింకులు బయటపడ్డాయి. ఇది ఒక్కరికే పరిమితమైందా.. లేకుటే సమూహాలుగా ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆవారాగా తిరిగే 23 ఏళ్ల యువకుడు యండీ యమన్ ఆన్‌లైన్ ద్వారా ఐసీస్‌తో సంబంధాలు ఉన్న వ్యక్తులతో పరిచయం పెంచుకున్నట్లు సమాచారం. యమన్ తండ్రి కాంపౌండర్ కాగా తల్లి టైలరింగ్ చేస్తోంది. జార్ఖండ్‌లోని రాంచీలో అరెస్ట్ అయిన అషర్ డానిష్‌ను విచారించగా అతను ఇచ్చిన సమాచారంతో ఢిల్లీ పోలీసులు బోధన్‌లో సోదాలు నిర్వహించడంతో యువకుడు పట్టుబడటంమరోసారి బోధన్‌తో ఉగ్ర లింకుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఢిల్లీకి చెందిన 12 మందితో కూడిన స్పెషల్ టీమ్ ఆ యువకుడిని అదుపులోకి తీసుకొని బోధన్ కోర్టులో ప్రవేశపెట్టి కోర్టు రిమాండ్ రిపోర్ట్ ఆధారంగా యువకుడిని ఢిల్లీకి తీసుకెళ్లినట్లు సమాచారం. గతంలో బోధన్‌లో 72 నకిలీ పాస్‌పోర్టుల వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఉగ్ర లింకులు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

బోధన్‌లో దొంగ పాస్‌పోర్టుల వ్యవహారం..

బోధన్ పట్టణంలో గతంలో వెలుగు చూసిన దొంగ పాస్‌పోర్టుల వ్యవహారం మరువకముందే మరోసారి ఉగ్రలింకుల వ్యవహారం కలకలం సృష్టిస్తుంది. ఒకే చిరునామాపై 72 దొంగ పాస్‌పోర్టులు పొందినట్లు అప్పట్లో పోలీసులు నిర్ధారించారు. నకిలీ ఆధార్‌కార్డులకు నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఎస్సైతో పాటు ఏఎస్సైలు కీలకపాత్ర పోషించగా వారిని పోలీసులు అరెస్టు చేశారు. బంగ్లాదేశ్ పౌరుడితో పాటు ఇద్దరు రోహింగ్యాలు, మీసేవ నిర్వాహకుడితో పాటు పలువురిని అరెస్టు చేశారు. బోధన్‌తో పాటు నిజామాబాద్ పట్టణంలో ఉగ్ర లింకులపై పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్న ఉగ్రలింకులు మాత్రం తగ్గడం లేదు. మహారాష్ట్రతో పాటు కర్నాటక, హైదరాబాద్‌లకు నిజామాబాద్, బోధన్ నుంచి రైలు మార్గం ఉండటం ఉగ్ర చర్యలకు ఊతం ఇచ్చేలాగా ఉంటుంది. గతంలో పీఎఫ్ఐ మూలాలు ఇప్పుడు ఉగ్రమూలాలు జిల్లాలో కలకలం సృష్టిస్తున్నాయి.

జిల్లాలో ఉగ్ర లింకులు..

జిల్లాలో ఎప్పటి నుంచో ఐఎస్ఐ, ఐఎస్ఐఎస్ ఉగ్రవాద ప్రేరేపిత సంస్థలతో లింకులు ఉన్నాయి. ఇక్కడి యువతను రెచ్చగొట్టి ఉగ్రవాద చర్యలకు పాల్పడిన ఘటనలు గతంలో ఎన్నో వెలుగులోకి వచ్చాయి. స్టూడెంట్ ఇస్లామిక్ మూమెంట్ ఆఫ్ ఇండియా

మిగతా 8వ పేజీలో...



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జీవీఎన్ భరత లక్ష్మి

13న జాతీయ లోక్ అదాలత్

- వర్చువల్ హాజరుకూ అనుమతి
- జిల్లా ప్రధాన న్యాయాధికారి జీవీఎన్ భరత లక్ష్మి

నిజామాబాద్ లీగల్, సెప్టంబర్ 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఈనెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌కు చేయుతనివ్వాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్‌పర్సన్ జీవీఎన్ భరత లక్ష్మీ కోరారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని తన చాంబర్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కక్షిదారులు కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. 13న జాతీయ లోక్ అదాలత్ కోర్టుకు వచ్చే వీలు కుదరక పోతే తమ న్యాయవాదితో సంప్రదించి వీడియో కాల్ ద్వారా వర్చువల్‌గా న్యాయ మూర్తులను సంప్రదించే వెసులు బాటును కలుగజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి ఉదయ భాస్కర్ రావు న్యాయవాదులు పాల్గొన్నారు.

రేపు పెన్షన్ అదాలత్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ సమస్యల పరిష్కారానికి శుక్రవారం పెన్షన్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ సిద్ధార్థ్ సుహాస్ తెలిపారు. నగరంలోని పీఎఫ్ కార్యాలయంలో ఉదయం 11గంటల నుంచి 11.30 వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిర్యాదుదారులు వెబ్‌సైట్‌లో మీటింగ్ నెంబర్ 26433501502, పాస్‌వర్డ్ 1234 ఎంటర్ చేసి కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలన్నారు.



ఎక్సైజ్‌లో బదిలీలకు లైన్ క్లియర్!

- ఆదాయాన్ని ఆర్జించే శాఖలకు మినహాయింపు
- ఉద్యోగుల్లో ట్రాన్స్‌ఫర్‌పై ఆశలు
- ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎనిమిది సంవత్సరాలుగా బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఎక్సైజ్ ఉద్యోగులకు ప్రభుత్వం జారీ చేసిన జీవోతో బదిలీల ప్రక్రియపై ఉద్యోగుల ఆశలు చిగురించాయి. రెండు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఆదాయాన్ని ఆర్జించే విభాగాలను బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ జీవోను జారీ చేసింది. కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఆదాయాన్ని ఆర్జించే శాఖలైన వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, స్టాంప్‌ల విభాగాలలో బదిలీలు నిషేధం ఉండేది. దీంతో బదిలీలు చేయాలని ఆయా శాఖల అధికారులు ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నారు. గత ప్రభుత్వ హయాం నుంచి ఎక్సైజ్ ఉద్యోగులు ప్రతి రాజకీయ నాయకుడిని కలిసి బదిలీలు చేయాలని వినతిపత్రాలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రితో పాటు మంత్రులను సైతం కలిసి బదిలీలు చేపట్టాలని కోరారు. బదిలీలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే బదిలీల ప్రక్రియ చేపడుతామన్న సమయంలో ఎన్నికలు తదితర పరిస్థితుల్లో బదిలీల ప్రక్రియ ఎప్పుడూ ఆగిపోతూ వచ్చింది. ప్రభుత్వం ప్రస్తుత జీవోతో ఉద్యోగులకు బదిలీల ప్రక్రియ జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎక్సైజ్ ఉన్నతాధికారులు తొందరగా నిర్ణయం తీసుకొని బదిలీలు చేపట్టాలని ఎక్సైజ్ అధికారులు కోరుతున్నారు.



మాట్లాడుతున్న టీయూ వీసీ

ఇంజనీరింగ్ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తాం

- టీయూ వీసీ యాదగిరిరావు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తామని టీయూ వైస్‌చాన్సిలర్ ప్రొఫెసర్ యాదగిరిరావు అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఆరతి, నందిని, అతిక్ సుల్తాన్‌గోరి, బ్రహరాంబిక, నీలిమా, విద్యార్థులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో వైద్య విభాగాల ఆకస్మిక తనిఖీ



- సిబ్బంది పనితీరును పరిశీలించిన డీఎంహెచ్‌వో
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు



రోగుల వద్ద వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొనసాగుతున్న వివిధ వైద్య విభాగాలను డీఎంహెచ్‌వో రాజశ్రీ ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. జీజీహెచ్‌లో కొనసాగుతున్న క్షయ నియంత్రణ విభాగాన్ని, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమ విభాగ్‌ను, న్యూట్రీషియన్ రిహాబిటేషన్ కేంద్రాన్ని, ఎస్ఎన్‌సీ విభాగాలను విడి విడిగా సందర్శించి సిబ్బంది పనితీరును, హాజరుపట్టికను, వివిధ రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ వో మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు.

మిగతా 8వ పేజీలో...



వచ్చింది వచ్చినట్లే.. దిగువకు..

- ఎస్సారెస్పీకి 54వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- ప్రాజెక్టు నుంచి 54వేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో
- గరిష్ఠ స్థాయికి చేరిన ప్రాజెక్టు నీటిమట్టం
- ఎనిమిది గేట్లను ఓపెన్ చేసిన అధికారులు
- ప్రధాన కాలువలకు నీటి విడుదల

మెండోర, సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం పూర్తి స్థాయికి చేరిందని ప్రాజెక్టులోని ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న నీటిని వచ్చింది వచ్చినట్లే వరద గేట్ల ద్వారా గోదావరిలోకి ప్రాజెక్టు ప్రధాన కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతుందని ప్రాజెక్టు ఈఈ చక్రపాణి తెలిపారు. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టులోకి 54వేల 545 క్యూసెక్కుల వరద చేరుతుండగా ప్రాజెక్టు

మిగతా 8వ పేజీలో...

‘సెంచరీ’ కొట్టేశాం...

- వంద రోజుల ప్రణాళిక విజయవంతం
- నగర పాలక సంస్థ కమిషనర్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వంద రోజుల ప్రణాళిక బుధవారంతో విజయవంతమైందని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో బుధవారం వందరోజుల ప్రణాళిక విజయవంతం కావడానికి సహకరించిన మున్సిపల్ సిబ్బంది అధికారులను ఘనంగా సన్మానించారు. అంతకుముందు వంద రోజుల ప్రణాళిక ముగింపు ర్యాలీని మునిసిపల్ కార్యాలయం నుంచి రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వరకు నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందితో కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళిక స్ఫూర్తితో భవిష్యత్తులో

మిగతా 8వ పేజీలో...



సన్మానం పొందిన మున్సిపల్ సిబ్బంది

క్రైం సమాచారం

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

భిక్కనూరు,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): భిక్కనూరులో నిర్వహించిన డ్రంక్ అంకెన్ డ్రైవ్ కార్యక్రమంలో పట్టుబడిన ఒకరికి సెకండ్ క్లాస్ న్యాయాధికారి చంద్రశేఖర్ బుధవారం రెండు రోజుల శిక్షను విధించినట్లు భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.మోటాట్‌పల్లి గ్రామానికి చెందిన గడ్డం అంజనేయులును కోర్టులో హాజరు పర్చగా సెకండ్ క్లాస్ న్యాయాధికారి రెండురోజుల జైలు శిక్షతో పాటుగా రూ.వెయ్యి జరిమానా విధించడం జరిగిందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

దాబా హోటల్ యజమానిపై కేసు నమోదు

జుక్కల్,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో స్టార్ దాబా హోటల్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ చంద్ర తెలిపారు. మంగళవారం రాత్రి కొందరు వ్యక్తులు దాబాలో మద్యం తాగుతుండగా జుక్కల్ పోలీస్ టీం హోటల్ పై దాడి చేసి మద్యం తాగిన వారిని అదుపులోకి తీసుకున్నారు. యజమాని మద్యం తాగిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దాబా హోటల్లో మద్యం తాగిన ఎంతటి వారైనా కేసు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి

రుద్రూరు,సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి):ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ మహిళ మృతి చెందిన ఘటన రుద్రూర్‌లో చోటు చేసుకుంది. రుద్రూర్ ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం రుద్రూర్ గ్రామానికి చెందిన గాండ్ల సాయమ్మ(55)ప్రమాదవశాత్తు గ్రామ శివారులోని చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. సాయమ్మ బట్టలు ఉతికేందుకు చెరువు వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తుకాలు జారి చెరువులో పడి మృతి చెందినట్లు ఆమె కుమారుడు గాండ్ల శ్రావణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జాతీయ రహదారిపై రోడ్డుప్రమాదం

» గుర్తుతెలియని లారీ ఢీకొనడంతో ఒకరి మృతి, 30 గొర్రెలవరకు మృత్యువాత




లారీ ఢీకొనడంతో మృతిచెందిన గొర్రెలు, కాపరి

కామారెడ్డిటౌన్,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండల శివారులోని పొందుర్తి జాతీయరహదారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో ఒకరు మృతిచెందగా 20వరకు గొర్రెలు మృత్యువాత పడినట్లు స్థానికులు తెలిపారు. పొందుర్తి జాతీయ రహదారిపై 100 నుంచి 150 వరకు గొర్రెలను తీసుకుని వెళ్తుండగా వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లింది. దీంతో మహబూబ్‌నగర్‌జిల్లా మర్కెల్ గ్రామానికి చెందిన గుడిగండ్లరాములు(55)అక్కడికక్కడే మృతిచెందగా మన్‌మోహన్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి.దాదాపు 30వరకు గొర్రెలు మృతిచెందాయి.మన్ మోహన్‌ను 108అంబులెన్స్‌లో కామారెడ్డి జీజీహెచ్‌ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మాన్యం(గొర్రెలుమేపుకుంటూ) కరీంనగర్ నుంచి కామారెడ్డి మీదుగా హైదరాబాద్‌కు గొర్రెలను మేపుకుంటూ వెళ్తుండగా మార్గమధ్యలో ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు.ఈ సంఘటనపై దేవునిపల్లి పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

నాగేపూర్‌లో ఆటో బోల్తా

» పలువురు విద్యార్థులకు గాయాలు



బోల్తా పడిన ఆటో

నవీపేట,సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగేపూర్ మూల మలుపు వద్ద బుధవారం ఆటో బోల్తా పడగా అందులో ప్రయాణిస్తున్న పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం మండలంలోని ఫకీరాబాద్ నుండి నవీపేటకు విద్యార్థిని, విద్యార్థులతో కూడిన ఆటో వస్తుండగా నాగేపూర్ మూల మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పలువురు విద్యార్థులకు గాయాలు కాగా వారికి స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఇందులో శ్రావణి అనే 10వ తరగతి విద్యార్థిని తలకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఆటో రిక్షాలో మోడల్ పాఠశాలకు చెందిన 11మంది విద్యార్థులు, బాలికల పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా అతనిని 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై ఎస్ఐ తిరుపతిని వివరణ కోరగా తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని అన్నారు.

బస్వాపూర్ పెద్దమ్మ ఆలయంలో చోరీ

» హుండీని పగులగొట్టిన దొంగలు



ధ్వంసం చేసిన హుండీ

భిక్కనూరు,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి) :అర్ధరాత్రి ఆలయాల చానల్ గేట్‌లను పగులగొట్టి గుర్తుతెలియని దుండగులు దొంగతనానికి పాల్పడిన సంఘటన భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని 44వ జాతీయరహదారిని ఆనుకుని ఉన్న ఆలయాల్లో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.భిక్కనూరుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని పెద్దమ్మ, ఎల్లమ్మ ఆలయాల్లో చానల్‌గేట్ల తాళాన్ని కట్టర్‌తో ఇద్దరు దొంగలు అర్ధరాత్రి దాదాపు రెండు గంటల ప్రాంతంలో పగుల గొట్టి లోనికి చొర బడ్డారు. అమ్మవారి విగ్రహానికి ఎలాంటి అభరణాలు లేకపోవడంతో పక్కన ఉన్న హుండీని పగులగొట్టి హుండీ డబ్బులను ఎత్తుకెళ్లారు. ఆలయంలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ ఇద్దరు దొంగలు ఏమాత్రం భయపడకుండా దొంగతనం చేయగా సీసీ కెమెరాల్లో పూర్తి ఘటన రికార్డ్ అయి ంది. గ్రామ ముది రాజ్, గౌడ సంఘం సభ్యుల ఫిర్యాదు మేరకు ఆలయాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ఘటన స్థలంలో క్లూస్‌టీం వేలిముద్రలను సేకరించారు. ఈఆలయంలో ఇటీ వల వరుసగా దొంగతనాలు జరుతున్నాయని, దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం సభ్యులు కోరారు. కాగా మండలం లోని జంగంపల్లి గ్రామంలో సైతం రెండు ఆలయాల్లో దొంగతనం జరిగింది.

ప్రమాదవశాత్తు గోడ కూలి ఒకరి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

భిక్కనూరు,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలో ఇంటి గోడ కూలి ఒకరు మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు బుధ వారం తెలిపారు. ఎసైస తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దూదాని జగీర్‌సింగ్ (36)కు చెందిన ఇంటి గోడలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సగం కూలాయి.ఉదయం ఇంటి వెనుకాల గల బత్రూంకి మరుగుదొడ్డికి వెళ్తుంగా ప్రమాదవశాత్తు వర్షానికి తడిసిన గోడ ప్రమాద వశాత్తు అతడిపై పడటంతో తీవ్రగాయాలతో మృతి చెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి జిల్లాకేంద్రానికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఐదుగురు పిల్లలు ఉన్నారు.

విద్యుత్ ప్రమాదం.. అప్రమత్తతే కీలకం

» రైతులు, మూగ జీవాలకు ముప్పు » జాగ్రత్తలు పాటించాలని అధికారుల సూచన



మరమ్మతులు చేస్తున్న దృశ్యం



పట్టణంలో మరమ్మతులు చేస్తున్న దృశ్యం

బోధన్,సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు విద్యుత్ ఉపకరణాలు వినియోగిస్తాం. కనీస జాగ్రత్తలు పాటించకుంటే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. అసలే వర్షాకాలం బయట విద్యుత్ ప్రమాదాలు జరిగేఅవకాశాలు ఎక్కువగాజరుగుతుంటాయి. గాలివానకు విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, విద్యుత్ వైర్లు తెగిపోతుంటాయి.ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు,విద్యుత్ సిబ్బంది కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తేవిద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

- ప్రమాదాలకు గల కారణాలు
- గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఇళ్ల మధ్యన, జన సంచారం ఉన్న ప్రాంతాల్లో ఉండి వాటికి చుట్టు కంచె లేకపోవడం.
- గ్రామాలలో ఇళ్లపైనుంచి ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఉండడం.
- వ్యవసాయ బావులు, పంట పొలాల్లో చేతి కంటే ఎత్తులో కర్రలపై ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఉండడం.
- వర్షాకాలంలో ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడడం వల్ల విద్యుత్ స్తంభాలు ఒక వైపు వంగడం, విరిగిపోవడం వంటి ప్రమాదాలకు కారణమవుతాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.
- విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్న తీరు
- ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫీజ్‌వైర్లు మార్చడం, చిన్నచిన్న మరమ్మతులు చేస్తున్నప్పుడు విద్యుత్ సరఫరా అయి ఉండడం వల్ల విద్యుత్ షాక్‌కు గురికావడం.
- వర్షాకాలంలో ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు నేలకొరగడం, తీగలు తెగి పడడంతో ప్రమాదాలు జరుగుతాయి.
- వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ స్తంభం నుంచి స్టార్టర్ డబ్బాలోకి ఉండే కనెక్షన్ సరైన వైరింగ్ లేకపోవడం వల్ల ఎమడపాటుతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.
- స్టార్టర్ డబ్బా నుంచి బోరు బావి మోటార్లకు వెళ్లే విద్యుత్ వైర్ కనెక్షన్ పొదల్లో ఉండి గడ్డి కోసేటప్పుడు ప్రమాదాలు జరుగుతాయి.
- తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- విద్యుత్ స్తంభాలు తెగిపడిన విద్యుత్ తీగలను తాకకూడదు.
- తడి చేతులతో విద్యుత్ స్విచ్‌లను, పరికరాలను ముట్టుకోవద్దు.
- పశువులకు విద్యుత్ స్తంభాలకు సమీపంలో గడ్డి వేయవద్దు
- పంట పొలాల వద్ద బావి తోడే మోటార్లు వాడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సొంతంగా మరమ్మత్తులు చేయవద్దు
- నాణ్యమైన స్టార్టర్ డబ్బాలు,సర్వీస్ వైర్లు వాడాలి
- ఉరుములు, మెరుములతో వర్షం కురిసే సమయంలో ఇంట్లోని టీవీ, కంప్యూటర్‌లు ఆఫ్ చేసి ఉంచాలి.

విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి



ఎక్కడైన విద్యుత్ సమస్యలు వస్తే వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా రైతులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రామాలలో వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ సమస్యలు ఏర్పడితే సొంతంగానే మరమ్మత్తులు చేస్తున్నారు. దీంతో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయి. - ట్రాన్స్‌కో డీఈ ముక్తార్ హైమద్

ప్రమాదకరంగా మోర్తాడ్ వంతెన

● రక్షణ గోడ లేకపోవడమే కారణం



సైడ్‌వాల్ లేక ప్రమాదకరంగా ఉన్న దృశ్యం



సైడ్‌వాల్ లేని బ్రిడ్జి

మోర్తాడ్ , సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మొండి వాగుపై నూతనంగా నిర్మించిన బ్రిడ్జి వద్ద వాహనదారులకు ప్రమాదం పొంచివుంది. గత ప్రభుత్వ పాలనలో మొండివాగుపై ఉన్న బ్రిడ్జి పక్కనే రెండవ బ్రిడ్జిని నిర్మించారు. కాగా బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన దానికి తుదిమెరుగులు దిద్ది, రంగులు వేసి ప్రభుత్వానికి స్వాదీనం చేయక ముందే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో అలానే వదిలేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం బ్రిడ్జిపై నుంచి రాకపోకలు ప్రారంభమయ్యాయి. అధికారులు బ్రిడ్జిని అధికారికంగా ఇప్పటి వరకు ప్రారంభించలేదు. అయితే బ్రిడ్జికి ఇరువైపులా సైడ్ వాల్స్ సేఫ్టి రాళ్లను ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. వాహనదారులు ఏమాత్రం ఎమరు పాటున్న ఉన్న ప్రక్కన వాగులో పడే ప్రమాదం ఉంది. సదరు కాంట్రాక్టర్‌కు బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో బ్రిడ్జికి ఇరువైపులా సేఫ్టి రాళ్లను, సైడ్‌వాళ్లను నిర్మించలేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి కొత్త బ్రిడ్జికి అన్ని అంగులు కల్పించాలని, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఇరువైపులా సేఫ్టీ రాళ్లను సైడ్ వాళ్లను నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రమాదాలు జరుగక ముందే అధికారులు స్పందించాలని అంటున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత

జక్రాన్‌పల్లి , సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మాజీ ఎంపీపీ అప్పల పెద్ద రాజన్న పంపిణీ చేశారు. బుధవారం మండలంలోని సికింద్రాపూర్‌లో 14 మంది లబ్దిదారులకు, కేశ్‌పల్లిలో 12 మందికి, గన్య తాండాలో 8 మందికి, బాల్ నగర్‌లో 5 గురికి, మాదాపూర్‌లో 4 గురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్‌ఎస్‌లో సైన్స్ సెమినార్

భీమ్‌గల్ , సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని బోయి గల్లిలో బాలికల ఉన్నత పాఠశాలలో క్వాంటం యుగం సంభావ్యత, సవాళ్లను ప్రారంభించడానికి అంశంపై సైన్స్ సెమినార్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. మెండోర ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్తి మొదటి స్థానంలో నిలవగా, బడా భీమ్‌గల్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐశ్వర్య ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి మండల విద్యాధికారి స్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింబాద్రి, శ్రీధర్, గంగామోహన్, గునేశ్వర్, అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలి

● బీజేపీ జిల్లా కార్యదర్శి సంఘం అనిల్ కుమార్

మెండోర, సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ నాయకులు సైనికుల్లా పని చేయాలని జిల్లా బీజేపీ కార్యదర్శి ఎన్నికల పరిశీలకుడు సంఘం అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలో బుస్సాపూర్ గ్రామంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు త్రీ బీజేపీ కార్యకర్త సైనికుల్లా పని చేస్తే బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మార ముత్యరెడ్డి, కొమ్ముల రమేష్, ముస్కు రాజారెడ్డి, శ్రీకాంత్, సతీష్‌తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

భీమ్‌గల్ , సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి జన్మదిన పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని శివసాయి హాస్పిటల్ లో మండల అధ్యక్షుడు ఆరె రవీందర్ , పట్టణ అధ్యక్షుడు కనకరం మధు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన 30 మంది బీజేపీ నాయకులు చౌట్‌పల్లి గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ యోగేశ్వర్, నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు ఓరగంటి కిషన్, ఈర్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి గరిపల్లి రాజేష్, శెట్టి ప్రేమ్‌చంద్, హరిప్రసాద్, పట్టన కిసాన్ మోర్చా అధ్యక్షుడు నీల గంగాధర్, రాగి అజయ్, సీనియర్ నాయకులు పఠాని ప్రవీణ్, హరీష్, శెవ్వ గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీజేపీదే విజయం

డొంకేశ్వర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని డొంకేశ్వర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మగ్గిడి చిన్నారెడ్డి అన్నారు. కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక సమావేశాన్ని మండల కేంద్రంలో రాజుల గుడి వద్ద నిర్వహించారు. గ్రామలాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోది ప్రవేశ పెట్టిన పథకాలే తమ పార్టీని గెలిపిస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సవరించిన జీఎస్టీ ప్రయోజనాలు త్వరలోనే సామాన్య ప్రజలకు చేరుతాయన్నారు. నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. సమావేశం అనంతరం బీజేపీ జిల్లా కమిటీకి ఎన్నికైన సందర్భంగా ఉపాధ్యక్షుడు పోతుగంటి సురేందర్, జిల్లా కార్యదర్శి పుల్కం వేణు, మండల అధ్యక్షుడు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాగర్ ముత్యం మహేందర్ గౌడ్, సంతోష్, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి మృతి

పిట్లం,సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి):మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన ఒడ్డె ప్రకాష్(36) ఇంట్లో ఉరేసుకొని మృతి చెందడం జరిగిందని పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలు ధర్మారం గ్రామానికి చెందిన ప్రకాష్ గత కొంత కాలంగా తన భార్య అయిన తులసితో కుటుంబ సంసార విషయంలో తరుచు గొడవలు పడుతుండడంతో ఆమె తన పుట్టింటి వద్దకు వెళ్లినది, 9 నాడు రాత్రి సమయంలో ప్రకాష్ తండ్రి నాగయ్య అనారోగ్యంతో మృతి చెందగా, అట్టి చావుకు వచ్చిన భార్య, బామ్మర్థిలతో 10వ తేదీ నాడు గోడవపడి తన ఇంట్లోకి ఉరేసుకొన్నాడని మృతుని తమ్ముడు బుచ్చయ్య ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వెంకట్‌రావ్ తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు, కోడుకు ఉన్నారని తెలిపారు.

నూతన రేషన్‌కార్డుల లబ్ధిదారులకు రేషన్ పంపిణీ

ముప్కాల్, సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని నల్లూర్ గ్రామంలో కొత్తగా మంజూరైన 45 రేషన్ కార్డుల లబ్దిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు కోసం నిరీక్షించిన లబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డికి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సునీల్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, బొంబాయి రాజు, రమణ, ఫణింద్ర, జక్కవత్రి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో విద్యార్థులకు క్విజ్ పోటీలు

మోర్తాడ్ , సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సీనియర్స్, హైస్కూల్ లెవల్ విద్యార్థులకు మోర్తాడ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీల్లో రాజేందర్, స్వప్నరాణి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈవో సమ్మిరెడ్డి షీల్డులను బహుకరించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఎం. శ్రావణ్ ప్రథమ స్థానం, ఉన్నత పాఠశాల స్థాయిలో సుంకెట్‌కు చెందిన కే.. వర్షిత ప్రథమ స్థానంలో నిలిచారు. వీరికి ఎంఈవో షీల్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, వివిధ పాఠశాలలకు చెందని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

16 నుంచి ఆలూర్ మండల స్థాయి క్రీడలు

ఆలూర్ , సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల స్థాయి పాఠశాల క్రీడలు ఈనెల 16 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ కన్వీనర్ నరేందర్ తెలిపారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో మండల క్రీడా పోటీల నిర్వహణపై వ్యాయమ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన జట్లకు సంబంధించిన డ్రా తీసారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజేష్, సురేందర్, సుజాత, ప్రశాంత్, నీలాకర్, తదితరులు పాల్గొన్నారు.


రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ఏర్గట్ల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఐకేపి ద్వారా వ్యవసాయ అనుబంధ రంగం అభివృద్ధి కోసం దేశీ కోళ్ళు, గొర్రెల పెంపకందారులకు అందిస్తున్న రుణాలను మహిళ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నేల్ల శివకుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపి కార్యాలయంలో 22మంది లబ్ధిదారులకు ఐకేపీ ఫామ్ విభాగం కింద మంజూరీ అయిన 11 లక్షల సామాజిక పెట్టుబడి నిధి రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కుందన లక్ష్మీ, సీసీ రాజేశ్వర్, అలేఖ్య, గ్రామ అధ్యక్షురాలు జక్కని లక్ష్మీ, వివోఏలు రాజ్‌కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కల్లడిలో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

ఆలూర్,సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలంలోని కల్లడి గ్రామంలో జిల్లా డీసీసీ సెక్రటరీ పోశెట్టి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్‌రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పోశెట్టి మాట్లాడుతూ ఎఫ్‌డీఎఫ్ నిధుల ద్వారా పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ. 30 లక్షలు, 60 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనందుకు, సీసీరోడ్ల నిర్మాణం, మైనార్టీ భవన నిర్మాణానికి, బస్సు షెల్టర్ కోసం నిధులు మంజూరు చేయించిన వినయ్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కల్లడి గ్రామ కాంగ్రెస్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిలగిరి శ్రీనివాస్, సిరికొండ మహేష్, బండారి రమేష్, కృష్ణ, యోహన్, రవి, గంగారాం, గంగాధర్, బాలరాజ్, శ్రీను, శివ, అరవింద్, సంతోష్, సురేష్ గౌడ్, రాజు, ధర్మయ్య పాల్గొన్నారు.

గొర్రెలకు, మేకలకు పారుడు వ్యాధి నిరోధక టీకాలు



దొన్కల్‌లో పారుడు వ్యాధి నివారణ టీకాలను ఇస్తున్న పశువైద్యాధికారులు

జక్రాన్ పల్లి,సెప్టెంబరు,10(ఆంధ్ర జ్యోతి): జక్రాన్‌పల్లిలో బుధవారం గొర్రెలకు, మేకలకు పారుడు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారిణి డాక్టర్ హర్షిత తెలిపారు. జక్రాన్‌పల్లిలో సుమారు 1856 గొర్రెలు, మేకల కు పారుడు వ్యాధి నివారణ టీకాలు వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు రవి, గోపాల మిత్ర సభ్యుడు రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మోర్తాడ్: మండ లంలోని దొన్కల్ గ్రామంలో పశువైద్య, పశుసం వర్ధక శాఖ ఆధ్వర్యంలో 930 గొర్రెలు, మేకలకు ఉచిత పారుడు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్‌రాజ్, పశువైద్య సిబ్బంది ప్రభాకర్, ప్రభాస్, తైసిన్, జీవాల పెంపకం దారులు దాసం మల్లేష్, మహిపాల్, మహేందర్, రాజన్న, మధుకర్, మహేందర్, రాకేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పోచారం పరామర్శ



ఎత్తొండ క్యాంప్‌లోబాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

కోటగిరి,సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని ఎత్తొండ క్యాంప్‌కు చెందిన రాధామోహన్‌ను బుధవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పరామర్శించారు. రాధా మోహన్ తనయుడు నెల రోజుల క్రితం అమెరికాలో తన మిత్రులతో కలిసి బోటులో ప్రయాణిస్తుండగా గుండెపోటుతో గుర్రై మృతి చెందారు. రాధా మోహన్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, సాయిబాబా, ఆనంద్, మనోహర్, బర్ల మధు తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



వినోద్‌ను సన్మానిస్తున్న రూరల్ ఎమ్మెల్యే

జక్రాన్‌పల్లి , సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): నిజామబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని బుధవారం జక్రాన్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. అనంతరం నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్ ను ఎమ్మెల్యే సన్మానించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు



ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ

ఆర్మూర్ టౌన్ , సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): మైనర్లు వాహనాలు నడపకూడదని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వవద్దని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ మస్తన్ అలీ అన్నారు. బుధవారం పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రఘుపతి, కళాశాల డైరెక్టర్ నవీన్, షీటీం కానిస్టేబుల్‌లు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో నేలకొరిగిన వరిపంట




వర్షానికి నేలకొరిగిన వరిపంట

ఎడపల్లి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి పండించిన పంట బుధవారం కురిసిన వర్షానికి నేలకొరగడంతో రైతుల కళ్లల్లో కన్నీళ్లు మిగిల్చింది. పంట చేతికి రావడానికి ఇంకా సమయం ఉండడంతో నేలకొరిగిన వరి పంట పైకి లేవక ధాన్యం నీటిలో మురిగిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ప్రతి సంవత్సరం ఏదోవిధంగా ప్రకృతి రైతును దెబ్బతీస్తూనే ఉన్నా రైతుమాత్రం భూతల్లిని నమ్ముకుని వ్యవసాయం చేస్తూనే ఉన్నాడు. వ్యవసాయం తప్ప వేరే పనితెలియని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ఎలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఏర్గట్ల/మెండోర/ముప్కాల్‌సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): బీజేపీరాష్ట్రనాయకులు ఎలేటిమల్లికార్జున్‌రెడ్డి జన్మ దినం సందర్భంగా బుధవారం తాళ్లరాంపూర్‌లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేపీ సీనియర్ నాయకులు తోకల నర్సయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. బాల్కొండ, ముప్కాల్ మండలాల్లో బుధవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముప్కా ల్ లో పడిలేచిన మర్రిచెట్టు వద్ద ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, బాల్కొండ, ముప్కాల్ బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్‌రెడ్డి, నవీన్, ముప్కాల్ మాజీ సర్పంచ్ ముస్కు భూమేశ్వర్, లింగా గౌడ్, నరేష్, గణేష్, సాయికిరణ్, సత్యనారాయణ, కార్తీక్, ప్రవీ ణ్, పాల్గొన్నారు. మెండోర: బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘ నంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రెడ్డి జన్మ దినం సందర్భంగా కేక్‌కట్ చేఉసి సీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మార ముత్యం రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి సంఘం అనిల్ కుమార్, శ్రీకాంత్, సతీష్, రమేష్, రాజారెడ్డి, మోహన్ పాల్గొన్నారు.



తాళ్లరాంపూర్‌లో నోట్‌బుక్‌లు అందజేస్తున్న నాయకులు

చిట్టాపూర్‌లో తెలుగు భాషా దినోత్సవం

ముప్కాల్, సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలం చిట్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా చిమ్మపూడి ఫౌండేషన్ హైదరాబాద్ వారు విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు నర్సారెడ్డి, బృగుమహర్షి, రాంరెడ్డి, పద్మ, ప్రవీణ్, రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం



● గంగారాం, ఏపీఎం, జుక్కల్

ప్రశ్న: డ్వాక్రా సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తున్నారా?

జవాబు: జుక్కల్ మండలంలోని వివిధ గ్రామంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాల మహిళా సభ్యులకు బ్యాంకుల ద్వారా చారన వడ్డీతో రుణాలు ఇప్పిస్తున్నాం.

ప్ర: రుణాలు పొందిన మహిళలు ఏ విధంగా ఉపాధి అవకాశాలు పొందుతున్నారు?

జ: బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న మహిళలు డబ్బులతో పాడి పరిశరమలు వివిధ వ్యాపారాలు నిర్వహించుకుంటూ మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడి అభివృద్ధి వైపు దూసుకెళుతున్నారు.

ప్ర: ఐకేపీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలు ఉపాధి అవకాశం ఎలా పొందుతున్నారు?

జ: ఐకేపీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలు సొంతంగా మహిళా టైలరింగ్ షాపులు ఏర్పాటు చేసి బట్టలు కుట్టి ఉపాధి పొందుతున్నారు.

ప్ర: జుక్కల్ మండలంలో దివ్యాంగులను గ్రామ సంఘంలో ఏర్పాటు చేయాలని నిబంధన ఉంది?

జ: జుక్కల్ మండలంలో ప్రతీ గ్రామంలో దివ్యాంగులను గుర్తించి డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేస్తాం. అదే విధంగా కిషోర బాలికల బాల బాలికలను సంఘంలో చేర్చుకుని బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడానికి అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తాం.

ప్ర: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 60 సంవతసరాల నిండిన మహిళలను డ్వాక్రా గ్రూపులో చేర్పించుకోవాలని ఆదేశాలు ఇచ్చారు?

జ: ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించి వివిధ గ్రామాలలో 60 ఏళ్లు నిండిన మహిళలను గుర్తించి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేస్తాం. అదే విధంగా వారికి బ్యాంకు నుంచి రుణాలు ఇప్పిస్తాం.

ప్ర: బ్యాంకు నుంచి శ్రీనిధి రుణాలు ఇప్పిస్తున్నారా?

జ: డ్వాక్రా సంఘాల సభ్యులకు రుణాలు సకాలంలో కట్టిన మహిళలను గుర్తించి శ్రీనిధి రుణాలు ఇప్పిస్తున్నాం.

ప్ర: ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులకు శ్రీనిధి ద్వారా లక్ష రూపాయలు రుణమిస్తున్నారా?

జ: డ్వాక్రా మహిళా సభ్యులు ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటే శ్రీ నిధి ద్వారా బ్యాంకు నుంచి లక్ష రూపాయలు రుణం ఇప్పిస్తున్నాం. ● (జుక్కల్, ఆంధ్రజ్యోతి)

సూక్ష్మ రుణాల పేరుతో దోపిడీ

- బాన్సువాడలో అధిక వడ్డీ బారిన పడుతున్న ప్రజలు
- చర్యలు తీసుకోవాలని వేడుకోలు



బాన్సువాడ రూరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులు వారి అనేక అవసరాలకు డబ్బులు అవసరం కావడంతో బ్యాంకుల నుంచి రుణాలు అంత సులువుగా పొందలేకపోతున్నారు. దీంతో వారి అవసరాన్ని ఆసరాగా చేసుకున్న కొం దరు బాన్సువాడలోని ప్రైవేటు ఫైనా న్స్ వ్యాపారులు రుణ దాతలకు అ ధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బాన్సువాడ మం డలంలో ఇంత తతంగం జరుగుతున్న అధికారులు నిమ్మకునిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధిక వడ్డీల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం తో అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

> సూక్ష్మ రుణాల పేరుతో స్థానికంగా కొందరు ప్రైవేటు ఫైనాన్స్ నిర్వాహకులు వందకు పది నుంచి ఇరవై రూపాయల వరకు వడ్డీ వసూళ్లు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వారం, నెలవారీతో డబ్బులు ఇచ్చి వడ్డీలకు ప్రజల పై ఒత్తిడి తీసుకువచ్చి, సమయానికి డబ్బులు చెల్లించలేదన్న కారణాలను చూపుతూ ఇచ్చిన డబ్బులను రెట్టింపు చేసి వాటికి వడ్డీలను వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.
>
> **సూక్ష్మ రుణాల పేరుతో దోపిడీ**

● బాధితుల పరిస్థితి అగమ్య గోచరం..

కుటుంబ, వ్యవసాయ అవసరాల కోసం రూ.5 వేల నుంచి రూ.10వేల వరకు రుణం తీసుకున్న వారు చివరికి లక్షల్లో అప్పుల పాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూ రుకుపోతున్నారు. అప్పులు తీర్చలేక కొందరు ఆస్తులను అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారులైతే వసూళ్ల పేరుతో మహిళలపై వేదింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వడ్డీ వ్యాపారుల బారిన పడిన బాధితుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

● వడ్డీ వ్యాపారుల ఆగడాలకు అధికారులు కళ్లెం వేయాలి..

రాష్ట్రంలో అధిక వడ్డీ వ్యాపారం చట్టవిరుద్దమ ని, రుణాలపై వడ్డీ రేటు చట్టపరంగా నిర్దిష్టమని సం బంధిత అధికారులు చెబుతున్నప్పటికీ గ్రా మాల్లో, పట్టణాల్లో బహిరంగంగానే అధిక వడ్డీ వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. గతంలో జిల్లావ్యాప్తంగా వడ్డీ వ్యాపారుల ఇళ్లలో, ఫైనాన్స్‌లలో దాడులు జరిగిన బాన్సువాడ మండలంలో మాత్రం ఈ అధిక వడ్డీ వ్యాపారం ఆగడం లేదు. పైగా సేల్ డీడీల పేరుతో రూ.కోట్ల వ్యాపారం కొనసాగుతుందని, పోలీసులు, అధికారుల దృష్టికి వెళ్లిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తు న్న పరిస్థితి ఉంది. ప్రజల ఆర్థిక కష్టాలను వాడుకుని లబాలు దోచుకుంటున్న అధిక వడ్డీ వ్యాపారులను అరికట్టడానికి సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలపి ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో జరుగుతున్న సూక్ష్మ రుణాలు, సెల్ డీడీ దందాపై అధికారులు, పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి బాధితులను ఆదుకోవాల్సి అవసరం ఉందని ప్రజల కోరుతున్నారు.

నీటి సమస్య పరిష్కరించండి

● మిర్జాపూర్ గ్రామస్థుల నిరసన



మిర్జాపూర్‌లో నీటి సమస్యను వివరిస్తున్న కాలనీ వాసులు

నసురుల్లాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో 2, 3, 6వ వార్డులో బుధవారం ఉదయం ప్రజలు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. మూడు నెలలుగా నీటి సమస్య తీవ్రంగా ఉందని, గ్రామస్తులు వాపోతున్నారు. మిషన్ భగీరథ నీరు బురద నీరు వస్తుందని తాగడానికి వాడడానికి నిరుపయోగంగా మారిందని అన్నారు. బోర్లు గ్రామంలో ఉన్నప్పటికీ వాటిని మరమతులు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. వీధి దీపాలు వెలగడం లేదు పారిశుధ్యం చెత్త తొలగించడం లేదని అన్నారు. ఈ సమస్యపై గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, వెంటనే కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో నీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సబ్బిది రమేష్, సబ్బిడి మోగులవ్వ, మోహన్, కులకర్ణి సురేష్, శ్రీకాంత్, కమ్మరి విఠల్, వినయ్, ప్రవీణ్,అనిత, గంగామని,రజనీ, జంగిలి మదాబాయ్, గంగారాం , వారాల పద్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు అందుబాటులో ఆట వస్తువులు



ఆట వస్తువులను ప్రారంభిస్తున్న దృశ్యం

బాన్సువాడటౌన్ , సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఆట వస్తువులు ఉన్నాయని పిల్ల ల వైద్య నిపుణులు కిరణ్ అన్నారు. బుధవారం ఆయ న శిశుమందిర్ పాఠశాల మైదానంలో డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన ఆట వస్తువులను ప్రారంభించారు. విద్యార్థులు ఆటవస్తువులను సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో డా.శ్యాంసుందర్, డా.జీవన్‌రెడ్డి, డా. డి.సంతోష్ రెడ్డి, డా.స్వాతి, డా. సుధ, డా.సాయిలీల, డాజ సౌజన్య, నాగులగామ వెంకన్న, గుడాల నగేశ్ తదితరులున్నారు.

దాబా యజమానికి నోటీసులు



దాబా యజమానికి నోటీస్ అందజేస్తున్న అధికారులు

పెద్దకొడపగల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్న తక్కడ్ పల్లి పరిధిలో గల 36 ఫ్యామిలీ దాబాకు బుధవారం అధికారులు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ్‌కుమార్ మాట్లాడుతు తక్కడ్‌పల్లి పరిధిలో గల 36 దాబాలో అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్నారని, దీంతో 161వ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయ ని తెలిపారు. ప్రమాదాలను నివారించేందుకు గాను దాబాను తాత్కాలికంగా మూసి ఉంచాలని యజమానికి నోటీసులు అందజేశామన్నారు. గత కొద్ది రోజుల కిందట జుక్కల్ మండలానికి చెందిన ఓ వ్యక్తి బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో తాగి వాహనం నడపగా, డంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేసి పోలీసులు కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి 7 రోజుల జైలు శిక్ష వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

సమాజం మార్పు చెందాలంటే ఉపాధ్యాయులతోనే సాధ్యం

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడటౌన్ , సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సమాజం మార్పు చెం దాలంటే ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బాన్సువాడ మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డుకు ఎంపికైన 17 మందిని ఆయన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలు దేవాలయాలుగా నిలిస్తే అందులో పనిచేసే ఉపాధ్యాయులు దేవుళ్లుగా అభివర్ణించారు. ప్రతీ వ్యక్తి జీవితంలో విద్య ఎంతో ముఖ్యమని, విద్యతోనే విలువ దక్కుతుందన్నారు. ఆ విలువ ఉపాధ్యాయులు అందిస్తున్నారని తెలిపారు. పా ఠశాలల్లో మౌలిక వసతులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రభుత్వ సలహాదారు పోచారం



మద్నూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానించిన ఎంఈవో

విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

మద్నూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మద్నూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నాగయ్యతో పాటు 20 మంది ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్య శాఖ అధికారీ రాములు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులకు అభినందించారు. మద్నూర్ మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు శివరాం, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే నాయకుడు..పోచారం

- బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

బాన్సువాడటౌన్ , సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రజల కోసం పనిచేసే నాయకుడని బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్నా రు. బుధవారం పోచారం నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై చేసిన విమర్శలను వారు తిప్పికొట్టారు. ప్రజల కోసం పనిచేస్తూ , నియోజకవర్గ అభివృద్దిని కాంక్షించే గొప్ప నాయకుడు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బా న్సువాడలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాసుల బాల్‌రాజ్ కలిసి పనిచేస్తే ప్రతిపక్ష నాయకుల కళ్లు మండుతున్నాయని ఎద్దేవా చేశారు. ఏడు సార్లు పోచారం శ్రీనివాస్‌రెడ్డిని బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా ఎ న్నుకున్నారంటే తమనాయకుడిపై గల నమ్మకమని , ఇది ఇతర పార్టీల నాయకులు గమనించాలన్నారు. మరోసారి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గురువినయ్ , నాయకులు నార్ల సురేశ్ , ఏజాస్ , జంగం గంగాధర్ , ఖాలేక్ , చిన్న , దాసరి శ్రీనివాస్ , నార్ల రవీందర్ తదితరులున్నారు.

వెంకటరమణ గోవిందా.. గోవిందా..

మద్నూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : వెంకటరమణ గోవిందా గోవిందా అనే నామస్మరణ మండల కేంద్రంలో మార్మోగింది. మండల కేంద్రానికి బాలాజీ జెండా చేరుకుంది. ప్రతి ఏడాది మహారాష్ట్ర నుంచి బయలుదేరి మద్నూర్‌లో 11 రోజుల పాటు బాలాజీ జెండాకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 11 రోజుల పూజల అనంతరం మండలంలోని కొడిచిర గ్రామానికి భక్తులు తీసుకెళ్తారు. అక్కడి నుంచి వెంకటేశ్వర స్వామి తిరుపతికి కాలినడకన తీసుకెళ్తారని అర్చకులు తెలిపారు. ఉదయం, సాయంత్రం మండల కేంద్రంలోని గాంధీ చౌక్ లో ఉన్నటువంటి బాలాజీ జెండాకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతుంది.

పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం



జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

పెద్దకొడపగల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సముందర్ తండా పరిధిలో బుధవారం ఉపాధి హామీ నిధులతో పంచాయితీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు ఇందిర మాట్లాడుతు తాండ పరిధిలో గ్రామ పంచాయితీ భవననిర్మాణానికి గాను ఉపాధి హామి పథకం నుంచి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా పనులు ప్రారంభించామని తెలిపారు. తొందరలోనే జీపీ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి పంచాయితీ భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అనంతరం పీఆర్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతు మండలంలో సముందర్ తండా, విఠల్‌వాడీ తండా, చావుని తండాలకు ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరు కాగా పనులు ప్రారంభించామన్నారు. సముందర్ తండా మినహా మిగతా గ్రామాల్లోజీపి భవన నిర్మాణ పనులు సాగు తున్నట్లు తెలిపారు. దీంతో పాటుగానే పెద్ద కొడప్గల్‌తో పాటు, విఠల్‌వాడీ గ్రామాలకు ఉపాధి నిధులతో అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు గాను నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుజాత, తాండ వాసులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే బీసీ సభను అడ్డుకుంటాం

● ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సురేందర్

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించే బీసీ సభను అడ్డుకుంటామని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ స్పష్టం చేశారు. పంట పొలాలు నష్టపోయిన రైతులను నేటికీ ఆదుకోలేదని, రైతుల పట్ల సీఎంకు, స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇటీవల నియోజకవర్గానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను పరామర్శించకుండా విహారయాత్రకి వచ్చి వెళ్లినట్లుగా ఆయన పర్యటన సాగిందన్నారు. ప్రత్యేక నిధులతో కూడిన ప్యాకేజీ ఇస్తారనుకుంటే పది రూపాయలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రెండు, మూడు రోజుల్లో ప్యాకేజీ ప్రకటించకపోతే బీసీ సభను నియోజకవర్గ రైతులతో కలిసి అడ్డుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరానికి లక్ష చొప్పున పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు సంబంధించిన బోర్ మోటార్లు వరదలో కొట్టుకుపోయాయని వారికి వెంటనే ప్రభుత్వం కొత్త మోటార్లు అందజేయాలని అన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధి లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు. బీసీ సభ పేరిట సీఎం రేవంత్ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, బీసీల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం ఓట్ల కోసమే బీసీ సభ పేరిట కొత్త నాటకానికి తెరతీసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముదాం సాయిలు, కపిల్ రెడ్డి, ఏగుల నర్సింలు, సతీష్, ఇమ్రాన్, అరవింద్ గౌడ్, పృథ్వీరాజు, గంగారెడ్డి, మనోజ్, బర్కత్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



మద్నూర్‌లో క్రీడా పోటీలను ప్రారంభించిన కవి వెంకట్

మద్నూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బాలుర గురుకుల పాఠశాల పిటి గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని అన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

బీర్కూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల బీర్కూర్ మండలంలో పలు ఇళ్లు పాక్షికంగా, పూర్తిగ దెబ్బతిన్నాయి. ఇదిలా ఉండగా రామకృష్ణ మిషన్ బేలూరు మఠ్, వెస్ట్ బెంగాల్ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారు బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. బుధవారం ఇళ్లు కోల్పోయిన పది మంది బాధితులకు ఆర్థికసాయం, నిత్యవసర సరుకులు అందజేశారు.



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం

బాన్సువాడటౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి ఐలమ్మ వర్ధంతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు. అదేవిధంగా బీజేపీ పట్టణాధ్యక్షుడు కోనాల గంగారెడ్డి నాయకులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు దుద్దాల అంజిరెడ్డి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. విద్యార్థి సంఘాల నాయకులు బాల్‌రాజ్ ఐలమ్మ వర్ధంతిలో పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు రజకుల నివాళి



ఎల్లారెడ్డిలో చాకలి ఐలమ్మకు పూలమాలలు వేస్తున్న రజకులు

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న విగ్రహానికి రజకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజకుల మండల అధ్యక్షుడు సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఐలమ్మ కేవలం రజకుల కోసం మాత్రమే దొరలతో పోరాటం చేయలేదు అని అన్ని వృత్తి రీత్యా కులాల జీవుల ప్రజలను అణిచి వేస్తున్న దొరలపై ప్రాణాలను తెగించి కొడవలి జులిపించి పోరాటం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా, ఇతర పార్టీ నాయకులు రజకులు గౌరవ అధ్యక్షులు పర్వయ్య, సంగమేశ్వర్, శేఖర్, స్వరూప, చరణ్ ప్రవీణ్ అనిల్ సాయిలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల

మద్నూర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) :రాబోయే స్థానిక ఎన్నికలను పురస్కరించుకొని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను బుధవారం డోంగ్లి ఇంచార్జి ఎంపీడీవో వెంకట నరసయ్య, డోంగ్లి ఎంపీడీవో కార్యాలయంలో నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. డోంగ్లి మండలానికి సంబంధించి ఎంపీటీసీ స్థానాలు పోలింగ్ కేంద్రాల తుది జాబితాను బోర్డుపై ప్రదర్శించినట్లు తెలిపారు. ఆయనతో పాటు అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నసురుల్లాబాద్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండల కేంద్రానికి చెందిన సహకరి కిష్టవ్వ మూడు రోజుల క్రితం మరణించింది. దీనితో గ్రామస్తులందరూ ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్తులందరూ అంత్యక్రియల ఖర్చును భరిస్తూ, 20 వేల 451 రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ కంది మల్లేష్, మాజీ సర్పంచ్, గ్రామస్తులు అయినాల లింగం, భోజనం సాయి, అల్లం గంగారం, వెంకన్న, సాకలి సాయిలు, సాయిలు, శంకర్ నాయక్ పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన నాయకులు

ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

» ఇళ్లు మంజూరైన వారందరూ నిర్మించుకోవాలి

» ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి

మోపాల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పేద ప్రజలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ల ఫోరం అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి అన్నారు. బుధవారం రూరల్ మండలంలోని కాలూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. గ్రామంలో 31 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, కొందరు నిర్మాణ పనులు మొదలు పెట్టగా, మిగిలిన లబ్ధిదారులు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు అగ్గు భోజన్న, బాగారెడ్డి, వీడీసీ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అన్నాన్‌పల్లిలో మలేరియా క్యాంపు

ఇందల్వాయి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నాన్‌పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ ప్రజలకు మలేరియా క్యాంపును బుధవారం నిర్వహించారు. ఈ క్యాంపులో 30 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు. డెంగ్యూ వ్యాధిపై తగు జాగ్రత్తలు సూచించారు. ఇంటిలోపల కానీ బయట ఆవరణలో కానీ నీళ్లను నిలువ ఉంచుకోవడం సరికాదని, నీళ్ల నిల్వ ద్వారానే దోమలు వ్యాప్తి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, మలేరియా అధికారి రాజేందర్, ఎంఎల్‌హెచ్‌పీ లియా, ఆరోగ్య కార్యకర్తలు వెంకట్‌రెడ్డి, ఏఎన్ఎం మమత, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్వంత్, ఆశావర్కర్లు, జులేఖ, భాగ్య, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కేర్ డిగ్రీ కాలేజీలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూ

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి):కేర్ డిగ్రీ కళాశాలలో ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేర్ డిగ్రీ కళాశాల ఇమార్టికస్ సహకారంతో శాశ్వత ప్రాతిపదికన "హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఆక్సిస్ బ్యాంక్, ఎస్‌బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకులలో ఉద్యోగాల కోసం ఈనెల 12న వాకింగ్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు. ఉదయం 10.30 నుంచి కేర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల అర్హతలు డిగ్రీ, బీటెక్‌లో 50 శాతం మార్కులు కలిగి ఉండి 26 సంవత్సరాలలోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. మిగతా వివరాల కోసం 9321825562 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మరో రెండు రోజుల గడువు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి):ఇంటర్మీడియట్ 2025-26 విద్యాసంవత్సరం అడ్మిషన్లకు గాను మరో రెండు రోజులు గడువు ఇస్తున్నట్లు ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఇతర అన్ని సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్‌లో లాగిన్ ఓపెన్ చేసి ఈనెల 11, 12వ తేదీలలో రెండు రోజులు అవకాశాన్ని ఇంటర్ బోర్డు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్‌బోర్డు ఆదేశానుసారం ప్రైవేటు కళాశాలలో నామినల్ రోల్ కరెక్షన్ కోసం ప్రతి విద్యార్థికి రూ.200 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎలాంటి రుసుము లేకుండా అడ్మిషన్ లాగిన్ మార్పుల కోసం అన్ని పనులు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. మరోసారి అడ్మిషన్ లాగిన్ ఉండదని అన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి):రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో బుధవారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని క్లబ్ చైర్మన్ పాకాల నర్సింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రమేష్, కాకతీయ రీజియన్ ట్రైనర్ రంజిత్‌సింగ్, ప్రాజెక్టు చైర్మన్ చంద్రశేఖర్, సభ్యులు గిరీష్‌కుమార్, గౌరీ శంకర్, వీరభద్రం, దండు గోవర్ధన్, సూర్యప్రకాశ్, రాజశేఖర్, వినోద్ పవార్, వాసు, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన గ్రామ పాలన అధికారులు

సిరికొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖను బలోపేతం చేయడంలో భాగంగా నియామకం చేసిన గ్రామ పాలన అధికారులు బుధవారం విధుల్లో చేరారు. సిరికొండ మండలంలో 15 క్లస్టర్లు ఉండగా పదకొండు క్లస్టర్లలో గ్రామ పాలన అధికారులుగా చేరిన పదకొండు మంది అధికారులు విధుల్లో చేరినట్టు మండల రెవెన్యూ అధికారి గంగారాం తెలిపారు. పోచ్చూర్,పందిమడుగు, చీమన్‌పల్లితాండలో క్లస్టర్లకు ఎవరు రాలేదని, ప్రస్తుతం ఆ నాలుగు క్లస్టర్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

మోడల్ స్కూల్ వరకు ఆర్టీసీ బస్సు నడపాలి

డిచ్‌పల్లి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మహేషాప్ ఇస్సాపూర్ గ్రామాల విద్యార్థులకు డిచ్‌పల్లి మోడల్ స్కూల్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని టీయూసీఐ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిచ్‌పల్లి మండలం ముష్కూర్, ఇస్సాపూర్ నుండి 60 మంది విద్యార్థులు డిచ్‌పల్లి మోడల్ పాఠశాలలో చదువుకుంటున్నారని అన్నారు. నిత్యం పాఠశాలకు రావాలంటే బస్సులు లేక సమయం మించిపోతుందని అన్నారు. వెంటనే ఆయా గ్రామాల గుండా మోడల్ స్కూల్ వరకు ఆర్టీసీ బస్సు నడపాలని వారు డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ పార్టీకి నిజాంపూర్

ఎంపీటీసీ మాజీ సభ్యుడి రాజీనామా

నవీపేట,సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి):మండలంలోనినిజాంపూర్ మాజీ ఎంపీటీసీ ఎంకృష్ణ మోహన్ రావు బుధవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.ఈ సందర్భంగా తన రాజీనామా పత్రాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పంపించారు.ఇటీవల పార్టీలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇకపై ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో పని చేయనున్నట్లు కృష్ణ మోహన్ రావు పేర్కొన్నారు.

మంత్రిని కలిసిన రెవెన్యూ ఉద్యోగుల సంఘ నాయకులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి):రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో పొంగులేటిని కలిసి రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను విన్నవించి వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీసీఎల్ఏతో చర్చించి పూర్తిప్రక్రియ చేయడానికి ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సంఘ నాయకులు

చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం

» ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలి

» ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక్‌నగర్‌లోని ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. .

మోపాల్: పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని సారంగపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు పోశన్న అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని సజావు పాఠశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, విద్యాసాగర్, మనోహర దేవేందర్, కృష్ణంరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముప్కాల్: మండలంలో ఐలమ్మ వర్ధంతిని రజక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ముప్కాల్, బాల్కొండ మండలాల్లో ఆమె విగ్రహానికి పూలమాల



ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

వేసిన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యమకారుడు బుల్లె రాంరెడ్డి, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్మూర్ టౌన్: పట్టణంలోని దోబీఘాట్ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దమ్మన్న స్వామి, రజక ఐక్యవేదిక జిల్లా యువజన కమిటీ అధ్యక్షుడు మీరా శ్రావణ్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు చౌదరి పోశన్న, కొండూర్ నరేష్, పెర్కిట్ గంగాధర్, మీరా నాగేష్, సల్లగిరి దినేష్, ప్రసాద్, రాజు, గోపి, దినేష్, ప్రేమ్, విఠల్, చింటు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్: పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్మూర్: పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. దోబీఘాట్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, జాదవ్‌రాజు, సాయిలు, కృష్ణ, నర్సయ్య పాల్గొన్నారు.

ఎడపల్లి: మండల కేంద్రంలో రజకుల సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల రజక సంఘం ప్రధాన కార్యదర్శి మల్లేషం శ్రీనివాస్, సంఘం సభ్యులు మల్లేషం భాస్కర్, నాగయ్య, సాయిలు, నరేందర్, హన్మండ్లు, గంగాశేఖర్, లింగన్న, సాయమ్మ తదితరులు ఉన్నారు.

రుద్రూరు: మండల కేంద్రంలోని రజక సంఘంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.

కోటగిరి: కోటగిరి, పోతంగల్ మండలాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెంటయ్య, నాయకులు బర్ల మధుకర్, కొట్టం మనోహర్, కాశీరాం, సత్యనారాయణ, సాయిబాబా, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మండల రజక సంఘం అధ్యక్షుడు మొర్రాడ్ నగేష్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. చిన్నవాల్గోట్ గ్రామంలో బండి నరేష్ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

సైకిల్ ఎక్కిన చదువుల కలలు

» 30 మంది విద్యార్థినులకు దాతల చేయూత

» ఔదార్యం చాటిన పూర్వ విద్యార్థులు

» దాతల సహకారం మరువలేనిది : పాఠశాల హెచ్ఎం

కోటగిరి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రవాణా సౌకర్యం లేక చదువులకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థినుల కోసం దాతలు ముందుకు వచ్చారు. కోటగిరి మండలంలోని ఎత్తొండ జిల్లా పరిషత్ పాఠశాలలో 31మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను అందజేశారు. మండలంలోని యాద్గార్‌పూర్ గ్రామానికి చెందిన విద్యార్థినులు ఎత్తొండ జిల్లా పరిషత్ పాఠశాలకు వచ్చి చదువుకోవాల్సి ఉంది. బస్సు సౌకర్యం లేక విద్యార్థినులు పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న పాఠశాల పూర్వ విద్యార్థి ధనుంజయ్, రవి పటేల్ తమ స్నేహితులతో కలిసి 31మంది విద్యార్థినులకు సైకిళ్లను అందించారు. దాతల సహకారం మరువలేనిదని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, నవీన్, గ్రామస్తులు విలాస్ తదితరులు పాల్గొన్నారు.

విపత్తుల్లో సమర్థవంతంగా సేవలు అందించాలి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి):అనుకోని రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ఆపదమిత్ర మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న ఐదుగురు ఆపదమిత్ర వాలంటీర్లకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌ను కలిశారు. జిల్లాలో 300 మంది ఆపదమిత్ర వాలంటీర్లు మొదటి విడత శిక్షణ పూర్తిచేసుకోగా వారిలో నిజామాబాద్ జిల్లా నుంచి ఐదుగురిని ఎంపిక చేసి బెంగుళూరులోని ఎలక్ట్రానిక్ సిటీ ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ అకాడమీలో 21 రోజుల పాటు మరింత మెరుగైన శిక్షణ అందించారన్నారు. నిజామాబాద్ జిల్లా నుంచి సురేశ, జమున, రాజు, వెంకటేశ్, సునీల్ శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ వారిని అభినందిస్తూ మాస్టర్ ట్రైనర్ సర్టిఫికెట్లను అందజేశారు. మూడు వారాల పాటు బెంగుళూరులో అందించిన శిక్షణలో నేర్చుకున్న అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాస్టర్ ట్రైనర్ పూర్తి చేసుకున్న వాలంటీర్లు మిగతా వాలంటీర్లకు విపత్తులు సంభవించిన సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న, ప్రాణనష్టాన్ని ఎలా నివారించాలనే అంశాలపైన మెలకువలు తెలపాలని సూచించారు. విపత్తుల సమయాల్లో సైనికులుగా సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డీసెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలతో ఆపదమిత్ర ట్రైనర్లు

కళాశాలలో డీఐఈవో తనిఖీ

సుభాష్‌నగర్,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డీఐఈవో రవికుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఉదయం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి వెళ్లి ప్రతి తరగతి గదిని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ అధ్యక్షతన అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం డీఐఈవో రవికుమార్ మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడు విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా మొదటి తరగతిలోనే హాజరు తీసుకోవాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమన్వయంతో అన్ని సబ్జెక్టులలో సన్నద్ధం చేయాలని కోరారు. మొదటి సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేయాలని బోధనేతర సిబ్బందిని ఆదేశించారు. ప్రతి విద్యార్థి ఆపార్, పెన్ నెంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అధ్యాపకుల కొరత సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

పుస్తకాలను పంపిణీ చేసిన డీఐఈవో

నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల హాస్టల్ అధ్యాపకులు నర్సయ్య తన సొంత డబ్బులతో సమకూర్చిన స్టడీ మెటీరియల్, నోట్‌బుక్స్‌ను జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బుద్ధిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఐఈవో రవికుమార్

ఇబ్బందుల్లో ఉన్నవారికి చేయూతనందించాలి: ఏడీసీపీ

కమ్మర్‌పల్లి,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు సేవాతత్వాన్ని అలవరుచుకుని ఇబ్బందుల్లో ఉన్నవారికి తమవంతు గా చేయూత నందించాలని అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గట్టు బస్వారెడ్డిఅన్నారు. మంగళవారం రాత్రి కమ్మర్‌పల్లి లయన్స్‌క్లబ్ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఇబ్బందుల్లో ఉన్నవారికి సేవచేయాలన్నతపన ఉన్నవారికి లయన్స్‌క్లబ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి కమ్మర్‌పల్లి లయన్స్‌క్లబ్ నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో అలిండియా లయ న్స్‌క్లబ్ అధ్యక్షుడు బక్కేశ్వర్, రాజన్న, విశ్వనాథ్, సుధీర్‌బాబు, చైతన్య, సురేష్, లయన్స్‌క్లబ్ కమ్మర్‌పల్లి శాఖ నూతన అధ్యక్షుడు లక్కు, గంగా, దర్, ఉపాధ్యక్షుడు నడిమెల గంగారెడ్డి, కోశాధికారి తెడ్డుదేమేష్, పాలెపు నర్సయ్య, బద్దం రాజశేఖర్, సుంకరి విజయ్, పాల్గొన్నారు.



లయన్స్‌క్లబ్ లోగోను ఆవిష్కరిస్తున్న పాలకవర్గ సభ్యులు

ఉగ్ర జాడలా.. ఊడలా...?

(5వ పేజీ తరువాయి)

(సిమి)ని కేంద్ర ప్రభుత్వం నిషేధించిన తర్వాత పీఎఫ్ఐగా మారింది. 2022లో నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) కార్యకలాపాలు జిల్లా కేంద్రంలోని ఆటోనగర్‌లో వెలుగులోకి వచ్చాయి. జగిత్యాలకు చెందిన అబ్దుల్ ఖాదర్ కరాటే శిక్షణ పేరుతో యువతకు ఉగ్రవాద ప్రేరేపిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. జగిత్యాలకు చెందిన అబ్దుల్ ఖాదర్ నిజామాబాద్ జిల్లా కేంద్రంగా తన కార్యకలాపాలు నిర్వహిస్తూ ఇక్కడి యువతను శిక్షణ ఇచ్చినట్లు ఎన్ఐఏ పోలీసులు తేల్చారు. అప్పుడు నలుగురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు 42 మందిపై కేసులు నమోదు చేశారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా పీఎఫ్ఐని కేంద్రం నిషేధించింది. ఆర్మూర్‌లోని జిరాయత్ నగర్‌కు చెందిన షేక్ నవీద్‌కు ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు ఎన్ఐఏ సోదాలు నిర్వహించారు. పాకిస్తాన్, ఇతర దేశాల నుంచి ఆ యువకుడికి ఫోన్ కాల్స్ రావడంతో పాటు పెద్ద ఎత్తున డబ్బులు అకౌంట్‌లలో జమ అయినట్లు ఎన్ఐఏ గుర్తించింది. గతంలో జగిత్యాలకు చెందిన ఆజాం ఘోరీ జిల్లాలో తీవ్రవాద కార్యకలాపాలు నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బోధన్‌కు చెందిన విశ్వహిందూ పరిషత్ నాయకుడు పలవాది రామకృష్ణారావును చంపిన ఘటనలో ఆజాం ఘోరీ ప్రధాన నిందితుడుగా ఉన్నాడు. ఇతడిని కమ్మర్‌పల్లి పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు.

వచ్చింది వచ్చినట్లే.. దిగువకు..

(5వ పేజీ తరువాయి)

ఎనిమిది వరద గేట్ల ద్వారా గోదావరిలోకి 25వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా ప్రాజెక్టు ప్రధాన కాలువల ద్వారా 29వేల 545వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నుండి వరద కాలువ ద్వారా 19వేల క్యూసెక్కులు, కాలువ ద్వారా 5వేల 500 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా 2వేల 500 క్యూసెక్కులు, అలీసాగర్ గుత్ప ద్వారా 630 క్యూసెక్కులు, మిషన్ భగీరథ కు 231 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగుల 80 టీఎంసీల నీటిమట్టం కాగా బుధవారం సాయంత్రానికి 1091 అడుగుల 80 టీఎంసీల నీటినిల్వ ఉంది. జూన్ 1వ తేదీ నుండి ప్రాజెక్టులోకి 377 టీఎంసీల వరద నీరు చేరగా ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా ప్రాజెక్టు ప్రధాన కాలువల ద్వారా 310 నీటిని విడుదల చేసినట్లు ఈఈ తెలిపారు.

జీజీహెచ్‌లో వైద్య విభాగాల ఆకస్మిక తనిఖీ

(5వ పేజీ తరువాయి)

అందరూ కార్యక్రమాలకు అనుగుణంగా కేటాయించిన లక్ష్యాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. విధులకు గైర్హాజరవుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించేవారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైద్య సిబ్బందికి ఉచిత హెపటైటిస్ బి-టీకాలు...

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి ఉచిత హెపటైటిస్ బి-టీకాలను వేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ హాజరై హెపటైటిస్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో రాజశ్రీ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో భాగంగా ఉచిత హెపటైటిస్ బి-వ్యాక్సిన్‌ను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిబ్బందికి జిల్లా వ్యాప్తంగా అందరి సిబ్బందికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, బస్తీ దవఖానా, పల్లెదవఖానాలో వైద్య సిబ్బందికి రాష్ట్ర అధికారుల సూచనల మేరకు మిగతా విడతల్లో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, డీఐహెచ్ఎం డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ తుకారాం రాథోడ్, డీఐవో డాక్టర్ అశోక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంజన, డీటీసీ వో డాక్టర్ దేవినాగేశ్వర్,డాక్టర్ రజు, సుప్రియ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'సెంచరీ' కొట్టేశాం...

(5వ పేజీ తరువాయి)

పనిచేయాలని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వంద రోజుల ప్రణాళికలో డ్రైనేజీలు శుభ్రం చేయడం వల్లే భారీ వర్షాల వల్ల కూడా నగరంలో ఎటువంటి నష్టం జరగలేదన్నారు. సిబ్బంది మెరుగైన సేవల వల్లనే నగరం సుందరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రవీందర్‌సాగర్, డిప్యూటీ కమిషనర్ రవిబాబు, సానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల పాట్లు

» కేంద్రాల ఎదుట బారులు తీరిన అన్నదాతలు

» ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున పంపిణీ

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): మండలంలో యూరియా కోసం రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం జక్రాన్‌పల్లిలో యూరియా కోసం రైతులు పంపిణీ కేంద్రం వద్ద బారులు తీరారు. ప్రస్తుతం వరి పంటకు యూరియా అవసరం ఉన్నందున రైతులు యూరియా దొరకక రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కో రైతుకు రెండు చొప్పున యూరియా బస్తాలను పంపిణీ చేశారు. యూరియా పంపిణీ కేంద్రం వద్ద ఎలాంటి గొడవలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. డిచ్‌పల్లి సీఐ వినోద్ కుమార్, జక్రాన్‌పల్లి ఎస్ఐ శంకర్, ఇంటెలిజెన్స్ అధికారులు జీవన్‌రెడ్డి, సురేష్, రతన్, పోలీసులు యూరియా పంపిణీ కేంద్రం వద్ద ఉండి రైతులకు సలహాలు యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. సికింద్రాపూర్‌లో కూడా రైతులకు యూరియాను అధికారులు పంపిణీ చేశారు.

బాసరలో నిజామాబాద్ సీపీ పూజలు



గోదావరి నదికి హారతి ఇస్తున్న సీపీ శ్రీసాయి చైతన్య

బాసర, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయాన్ని బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి బుధవారం గోదావరి తీరంలో జరిగే నది హారతి పూజకు హాజరై స్వయంగా హారతితో పూజలలో పాల్గొన్నారు.

కేఎఫ్‌సీలో ఫుడ్‌సేఫ్టీ, మున్సిపల్ అధికారుల తనిఖీలు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గత రెండు రోజుల నుంచి నగరంలోని కేఎఫ్‌సీలో కుళ్లిన మాంసం అమ్ముతున్నారని ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆహార కల్తీ నియంత్రణ అధికారులు, మున్సిపల్ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కుళ్లిపోయిన చికెన్ వచ్చిందంటూ బాధితుడు ఫిర్యాదు మేరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు సునీత, నిఖిత, విక్రమ్‌లు, మున్సిపల్ అధికారులు ఎంహెచ్‌వో ఇతర అధికారులు సంయుక్తంగా తనిఖీలను నిర్వహించారు. కేఎఫ్‌సీ కిచెన్‌లోగల సాంపిళ్లను సేకరించారు. కేఎఫ్‌సీ యాజమాన్యానికి 10వేల రూపాయల జరిమానా విధించారు. ఈ తనిఖీలో సానిటరీ సూపర్‌వైజర్ సాజిద్ అలీ, సానిటరి ఇన్‌స్పెక్టర్లు సునీల్, మహిపాల్, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.



కేఎఫ్‌సీలో తనిఖీలు చేస్తున్న అధికారులు

సినిమా గైడ్


దేవి	: లిటిల్ హార్ట్స్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్	: మాటి (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్	: బాఘి-4 (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్	: మదరాసి (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1	: లిటిల్ హార్ట్స్ (11.00, 4.30, 7.30, 10.30)
	: కొత్తలోక (1.35)
స్క్రీన్-2	: మదరాసి (10.45) : ఘాటి (1.40)
	: బాఘి-4 (హిందీ) (4.35, 10.35) : కొత్తలోక (7.40)
స్క్రీన్-3	: ఘాటి (10.50, 10.30)
	: లిటిల్ హార్ట్స్ (1.40) : మదరాసి (4.30, 7.30)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1	: ది కంజూరింగ్ లాస్ట్ రైట్స్ (తెలుగు) (10.10, 1.05)
	: ది బెంగాల్ ఫైల్స్ (హిందీ) (4.00)
	: ది కంజూరింగ్ లాస్ట్ రైట్స్ (ఇంగ్లీష్) (8.05, 11.00)
స్క్రీన్-2	: కొత్తలోక (10.40, 4.40)
	: లిటిల్ హార్ట్స్ (2.00, 7.45) : ఘాటి (10.30)
స్క్రీన్-3	: లిటిల్ హార్ట్స్ (10.30, 10.50) : మదరాసి (1.15)
	: పరం సుందరి (హిందీ) (4.40) : బాఘి-4 (హిందీ) (7.35)
స్క్రీన్-4	: బాఘి-4 (హిందీ) (10.00, 1.15)
	: లిటిల్ హార్ట్స్ (4.30) : ఘాటి (7.15)
	: కొత్తలోక (10.40)



బిస్కెట్ (10గ్రా.)	ఆర్నమెంట్(10గ్రా.)	వెండి(10గ్రా.)
రూ.1,14,100	రూ.1,05,300	రూ.1310

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.170	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	: రూ.175	రూ.265	రూ. 285

